
లడ్డూను 1.87 కోట్లకు దక్కించుకున్న ఆర్‌వీ దియా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు


వేలం పాటలో కీర్తి రిచ్‌మండ్ గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు


ఖానాపూర్ వివేకానంద యూత్ లడ్డూను రూ. 7.50 లక్షలకు దక్కించుకున్న గూడ మహేందర్‌రెడ్డి


నార్సింగి హాల్‌మార్క్ వినినియా గేటెడ్ కమ్యూనిటీలో రూ.4.52 లక్షలకు దక్కించుకున్న లావణ్య కుటుంబం

రికార్డు స్థాయిలో గణపతి లడ్డూల వేలం


రూ.10 లక్షలకు లడ్డూను దక్కించుకున్న పోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి


రూ.1,30,500లకు లడ్డూను దక్కించుకున్న బిట్యారి శ్రీను కుటుంబ సభ్యులు


లడ్డూతో ట్రస్ట్ సభ్యులు జీవన్‌రెడ్డి తదితరులు

బండ్లగూడ: గణేష్ ఉత్సవాల ముగింపు రోజున నిర్వహించిన లడ్డూల వేలం పాటల ధరలు వందల్లో, లక్షల్లో నుంచి ప్రారంభమై కోట్లల్లోకి చేరింది. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సన్‌సిటీ కీర్తి రిచ్‌మండ్ గ్రేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డూ రికార్డు ధర పలికింది. 5 కిలోల ఈ లడ్డూను ఆర్‌వీ దియా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ. 1.87 కోట్లకు దక్కించుకున్నారు. ఆర్‌వీ దియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200కిపైగా వ్యక్తిగతదాతలు కలిసి ఈ లడ్డూను వేలంపాటలో కొనుగోలు చేశారు. గత సంవత్సరం ఇక్కడి లడ్డూ 1.25 కోట్లు పలికింది. ట్రస్ట్ సభ్యులు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. లడ్డూ వేలం పాటలో వచ్చిన డబ్బును అనాధ పిల్లలకు, సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాజేంద్రనగర్‌లోని ఉప్పర్‌పల్లి వాస్తవ్యులు పోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోరెడ్డి శ్రీపాల్‌రెడ్డిలు రూ.10 లక్షలకు సొంతం చేసుకున్నారు. హైదర్‌గూడ సర్దార్ వల్లభాయ్ పటేల్ గణేష్ మండప లడ్డూను బిట్యూరి శ్రీను కుటుంబ సభ్యులు రూ.1,30,500లకు, బుద్వేల్ శ్రీ బాలాజీ యూత్ అసోసియేషన్ లడ్డూను అంజికుమార్ 2లక్షల 5000లకు, శివరాంపల్లిలో లడ్డూను నరేశ్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్‌లు రూ.75 వేలకు సొంతం చేసుకున్నారు. అత్తాపూర్‌లో రూ.11లక్షల16000వేలకు ఏనుగుల సుభాష్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఈసారి రూ.1లక్ష5000వేలకు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. శంషాబాద్‌తో పాటు పలు మండపాల్లో లడ్డూల ధరలు తారాస్థాయికి పలికి రికార్డులను బ్రేక్ చేశాయి.


మధుబన్ కాలనీలోని లడ్డూను 70వేలకు సొంతం చేసుకున్న కరాటే శ్రీనివాస్


అత్తాపూర్‌లో రూ.11లక్షల 16000వేలకు కైవసం చేసుకున్న ఏనుగుల సుభాష్‌రెడ్డి


అలకాపూర్ టౌన్‌షిప్ పీవీఎస్ అకాడమీలో లడ్డూను రూ. 4.21లక్షలకు దక్కించుకున్న సాయిరాం బ్రదర్స్


మార్కండేయనగర్‌లోని లడ్డూను 1లక్ష 3వేలకు సొంతం చేసుకున్న సీరందాస్ నరేందర్


కోకాపేట ఎస్‌వీఎస్ యూత్ లడ్డూను రూ.3 లక్షలకు కైవసం చేసుకున్న మహేష్‌యాదవ్


మణికొండ శివపురి కాలనీ లడ్డూను రూ. 2.66 లక్షలకు దక్కించుకున్న మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి


మణికొండ పంచవటి కాలనీ లడ్డూను రూ.9,99,999కు స్వంతం చేసుకున్న దిలిప్‌రెడ్డి


బాబుల్‌రెడ్డినగర్‌లో లడ్డూను రూ. 5లక్షల 55వేల 5వందల 55కు సొంతం చేసుకున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్తా


హనుమాన్ యూత్‌లడ్డును రూ.5.91 లక్షలకు దక్కించుకున్న చిన్నమాదిరెడ్డి శివారెడ్డి


అత్తాపూర్‌లో లడ్డూను రూ.1లక్ష91వేలకు కైవసం చేసుకున్న గంగాల భూపాల్ రెడ్డి


మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో రూ.3లక్షల75 వేలకు కైవసం చేసుకున్న హర్షిత్ రెడ్డి, శివరెడ్డి.


అత్తాపూర్ మారుతి నగర్‌లో రూ.1.60లక్షలకు లడ్డూను దక్కించుకున్న రాజిరెడ్డి


పుప్పాలగూడ స్కైలా గేటెడ్ కమ్యూనిటీలో లడ్డూను రూ.10.05లక్షలకు కైవసం చేసుకున్న కేసాని లత జనార్ధన్ దంపతులు


మణికొండ పంచవటి కాలనీ 2వ లడ్డూను రూ. 3.33లక్షలకు దక్కించుకున్న రవికుమార్ కుటుంబం


మణికొండ తిరుమలహిల్స్‌లో లడ్డూను రూ. 5.31లక్షలకు కైవసం చేసుకున్న కస్తూరి రాములు


ఖానాపూర్‌లో లడ్డూను రూ.9.52లక్షలకు కైవసం చేసుకున్న శంకరి రాజు


ఆనంద బేహిల్స్ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డూను రూ.6.20లక్షలకు దక్కించుకున్న వెంకట్‌సుధీర్


కోకాపేటలో లడ్డూను రూ.9లక్షలకు దక్కించుకున్న మేడిపల్లి గణేష్


మణికొండలో లడ్డూను రూ. 9.11లక్షలకు కైవసం చేసుకున్న బుద్దోలు శ్రీకాంత్


ఖానాపూర్ క్వార్టర్స్ లడ్డూను రూ. 4.50లక్షలకు దక్కించుకున్న మన్నె వినోద్, నవీన్‌లు


ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న జీఎం, డీజీఎం, మేనేజర్లు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

రాజేంద్రనగర్: జలమండలి డివిజన్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుద్వేల్ జలమండలి కార్యాలయంలో జీఎం సాయి లక్ష్మీ, డీజీఎం ఖాజా జోహార్ అలీ, మేనేజర్లు శ్రావ్య రెడ్డి, సాజిద్ అలీలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ జావీద్, అక్తర్ అలీ తదితరులు పాల్గొన్నారు. శంషాబాద్‌లోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాన దినోత్సవాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ ఘనంగా నిర్వహించారు.


మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్‌పర్సన్ సుష్మ

- బండ్లగూడలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర జాతీయ జెండా ఎగురవేశారు.


సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయిస్తున్న మేయర్, కమిషనర్

విశ్వవిద్యాలయంలో..

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరిపాలన భవనం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అకాడమీలో..

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ అకాడమీలోని రాణీ రుద్రమదేవి ఆడిటోరియం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు.


పోలీస్ అకాడమీలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు


విశ్వవిద్యాలయంలో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అధికారులు

ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం


యజ్ఞమహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


యజ్ఞమహోత్సవంలో రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: విశ్వ సృష్టి కర్త శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని కాటేదాన్ శాంతి నగర్‌లో కొలువు దీరిన విశ్వకర్మ ఆలయంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు పతాక ఆవిష్కరణ, స్వామి వారికి ప్రత్యేక పూజలు, వేద పండితులచే మహాయజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి విశ్వకర్మ సంఘం సభ్యులు పులిగిల్ల శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

కాముని చెరువు పరిశీలించిన సీపీ

శంషాబాద్: పట్టణంలో బుధవారం రాత్రికి వినాయక నిమజ్జనం జరగనున్న సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కామును చెరువు సందర్శించారు. మున్సిపాలిటీ, రెవిన్యూ, ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న పనులను ఆయా అధికారులను అడిగారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శంషాబాద్ డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ బాలరాజు తదితరులున్నారు.


కాముని చెరువును పరిశీలిస్తున్న సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి తదితరులు




తెలంగాణ తల్లికి పాలాభిషేకం

మణికొండ: రాష్ట్ర సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి ప్రాయశ్చిత్తంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ కేంద్రం, మర్రిచెట్టు సర్కిల్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో అనేక చోట్ల రాజీవ్‌గాంధీ విగ్రహాలు ఉన్నాయని, తెలంగాణ విగ్రహం ఎక్కడా లేదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, నాయకులు నవీన్‌కుమార్, రాజేంద్రప్రసాద్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రేఖ, సింధు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేనేజ్ 8వ కాన్వొకేషన్

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) 8వ కాన్వొకేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ భగీరత్ చౌదరి విద్యార్థులను ఉద్దేశించి ఆన్‌లైన్‌లో మాట్లాడారు. వ్యవసాయం, రైతుల అభివృద్ధికి వ్యవసాయ, వ్యాపార రంగంలో టెక్నో మేనేజర్లను అభివృద్ధి చేయడంలో మేనేజ్ పాత్రను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐఎస్‌ఎం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ యోగితా రాణా విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్ ఉన్నతాధికారులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న యోగితా రాణా

ప్రకృతి గణపయ్యకు ఘనంగా పూజలు


వివేకానంద కాలనీలో పూజలు నిర్వహించిన మహిళా భక్తులు


పారాయణం చేస్తున్న వేద పాఠశాల విద్యార్థులు

శంషాబాద్: పట్టణంలోని వివేకానంద కాలనీలో హిందూ వికాస్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వరసిద్ధి వినాయకుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. మంగళవారం షాద్‌నగర వేద పాఠశాల విద్యార్థులు రుద్రపారాయణం చేశారు. కాశీపీఠం ఆచార్యులు శివశ్రీ సింగయ్య శివానుగ్రహ ప్రవచనం నిర్వహించారు. హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి రఘునాథ్‌రెడ్డి అతిథులను ఆహ్వానించి వారి సన్మానించి గణపతి ప్రతిమలను అందజేశారు. సుమారు 700 మంది అన్నప్రసాద వితరణ చేపట్టారు.

నిమజ్జనానికి తరలిన గణపయ్య


పిల్లోనిగూడలో గణేష్‌కు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెద్దషాపూర్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణపయ్య

శంషాబాద్ రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు మంగళవారం నిమజ్జనానికి తరలివెళ్లాయి. కాచారంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.39,001లకు రమేష్ యాదవ్ సొంతం చేసుకున్నారు. ఆట, పాటలు, భజనలతో వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు.

బీజేపీ విమోచన దినోత్సవం

నార్సింగి సర్కిల్‌లో జెండాను ఎగరవేసిన బీజేపీ నాయకులు

మణికొండ: నార్సింగి కూడలిలో బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్‌కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని 543 సంస్థానాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలో విలీనం చేసిన ఘనత అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని విమోచన దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు బిక్షపతియాదవ్, ప్రధానకార్యదర్శి శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న నాయకులు

హైదర్‌గూడలో..

అత్తాపూర్: హైదర్‌గూడలో గాంధీ విగ్రహం సమీపంలో విమోచన దినోత్సవంను పురస్కరించుకుని అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు సుభాష్‌రెడ్డి, బండారు రమేష్, సిద్దేశ్వర్, సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

మతసామరస్యంతో మెలగాలి

మణికొండ: మిలాద్–ఉన్–నబీ పండగ సందర్భంగా సోమవారం రాత్రి మణికొండ మున్సిపాలిటీ, వెంకటేశ్వర కాలనీలో బీఆర్‌ఎస్ నాయకుడు ఉపేంద్రనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు సమావేశానికి బీఆర్‌ఎస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అన్ని మతాలు సోదరభావంతో మెలగాలని, ఒకరి పండగ ఉత్సవాలలో మరొకరు పాల్గొంటారన్నారు. గత ప్రభుత్వంలో కులా లు, మతాలకు అతీతంగా అందరినీ ఒకే భావ ంతో గౌరవించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సీతారా ం, వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, కౌన్సిలర్‌లు పద్మారావు, నాయకులు షేక్ ఆరీఫ్ పాల్గొన్నారు.

సమావేశంలో బీఆర్‌ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి